విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

9783 మంది రైతులకు పంటల బీమా

విశాలాంధ్ర-కొనకనమిట్ల: 2022 ఖరీఫ్ సీజన్లో కంది పంట నష్టపోయిన రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో భాగంగా డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా కింద మండలంలోని 18 రైతు భరోసా కేంద్రాల పరిధిలోని 9783 మంది రైతులకు రూ11,68,63,396ల మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారిని కే ప్రసన్న రంగలక్ష్మి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 8వ తేదీన లాంచనంగా ప్రారంభిస్తారన్నారు. దానికి సంబంధించిన జాబితాలను అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఉంచామని రైతులు తమ పేర్లు జాబితాలలోఉన్నవో లేవు పరిశీలించుకోవాలని వ్యవసాయ అధికారిని కోరారు.

స్థలం కోసం రిలే దీక్షలు

విశాలాంధ్ర-మార్కాపురం: డివిజన్ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ సామాజిక భవనానికి స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలంటూ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు సోమవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఈ రిలే దీక్షలను మార్కాపురం నియోజకవర్గ సీపీఐ సెక్రటరి అందె నాసరయ్య, బీఎస్పీ పార్టీ మార్కాపురం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షులు కాలేబు మాదిగలు పూలమాలలు వేసి ప్రారంభించారు. దీక్షలో బహుజన సైన్యం నాయకులు జనుమాల నాగయ్య, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘం నాయకులు చింతగుంట్ల బాబు, ఎనిబెర కిషోర్, చిలకపాటి లింగమయ్య, పాపయ్య,రామాంజనేయులు, దీక్షలో కూర్చున్నారు. చిట్టెం రాజేష్, ఏసేబు, సిపిఎం నాయకులు రూబేన్, తదితరులు మద్దతు తెలిపారు. ఈ రిలే దీక్షలకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల దళిత సంఘాల నాయకులు, విద్యార్థులు, యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాబాను దర్శించుకున్న ఎంపీపీ దంపతులు

విశాలాంధ్ర-కొమరోలు: కొమరోలు పట్టణంలోని సాయిబాబా ఆలయాన్ని గురు పౌర్ణమి సందర్భంగా ఎంపీపీ దంపతులు ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా బాబాను దర్శించుకుని అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం వైసీపీ నాయకులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ దంపతులు ప్రారంభించారు. భక్తులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. గురు పౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన కామూరి రమణారెడ్డికి భక్తులు ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. భక్తులు భారీగా తరలివచ్చారు. కొమరోలు చింతలపల్లె గ్రామంలో సాయిబాబా ఆలయాన్ని గురు పౌర్ణమి సందర్భంగా జడ్పీటీసీ దంపతులు సారె వెంకటనాయుడు, సారె సుజాత సందర్శించారు. బాబాను దర్శించుకుని అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

విశాలాంధ్ర-టంగుటూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతుల రామారావు పాల్గొన్నారు. తన వంతు సహాయంగా ప్రతి నెల రూ.5వేలు, అదేవిధంగా జిల్లా స్థాయిలో బైపీసీ గ్రూప్‌లో (972/1000) ప్రథమ స్థానం సాధించిన కళాశాల విద్యార్థిని ఎస్.స్పందనకు రూ.25వేల నగదు ప్రోత్సాహం ఇచ్చిన కళాశాల పూర్వ విద్యార్థిని చిల్లా శారదని పోతుల రామారావు ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకట సుబ్బయ్య, కళా శాల ప్రిన్సిపాల్ బి.నారాయణ రావు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-సింగరాయకొండ: స్వేచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మలినేని గీతాంజలి ఆధ్వర్యంలో సోమవారం సింగరాయకొండ మండలం బింగినపల్లి పంచాయితీలో ఎస్సి కాలనీ మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్లులను సింగరాయకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల హెచ్ఎం కే రమాదేవి పాల్గొని అందజేశారు. హెచ్ఎం లక్ష్మణ్, అంబటి బ్రహ్మయ్య సర్పంచ్ విజయలక్ష్మి, వసుధ, ఉపాధ్యాయులు సాబత్తిన శ్రీనివాసులు, సుల్తాన్ బాషా, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, శివకుమారి ఆర్థిక సహాయం అందించినసంస్థ ప్రతినిధులను తిరుమల రావు మరియు అనిల్ కుమార్ లను అభినందించారు.

నారాయణ స్వామి ఆదాయం రూ.1.79 లక్షలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం: జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణ స్వామి ఆదివారం ఆదాయం రూ.1,79,464 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణా ధికారి నర్రా నారాయణరెడ్డి తెలిపారు. వీటిలో టికెట్ల అమ్మకం ద్వారా రూ.79,290, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.37,750, మహాప్రాకార నిర్మాణానికి రూ.20,348, అన్నదాన విరాళాలు రూ.42,076 మొత్తం రూ.1,79,464 వచ్చినట్లు తెలిపారు. వీటిలో సీఎస్‌పురం మండలం సీఎస్‌పురం గ్రామానికి చెందిన కశీదు నారాయణ భార్య రంగలక్ష్మమ్మ అన్నదానానికి రూ.10,016, నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చమిడిదపాడు గ్రామానికి చెందిన నల్లావుల కిశోర్ భార్య శ్రీలక్ష్మి మహాప్రాకార నిర్మాణానికి రూ.10,116 ఇచ్చినట్లు ఈఓ తెలిపారు.

సర్పంచుల నిర్బంధం అప్రజాస్వామికం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల పట్ల చూపుతున్న నిర్బంధ,నియంత పోకడలు అప్రజాస్వామికమని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీర భద్రాచారి ఆరోపించారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా వారికి రావలసిన నిధులు కోసం శాంతియుతంగా నిరసన తెలిపేందుకు కమీషనర్ కార్యాలయానికి వెళ్ళిన సర్పంచుల ను నిర్బంధించడం సరికాదన్నారు. నాలుగు నెలల క్రితం కేంద్రం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులు తన వద్ద ఉంచుకొని దారి మళ్లించిన ప్రభుత్వం తీరు మార్చుకోవాలన్నారు. బి. రాము యాదవ్, ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: మండల కేంద్రమైన దోర్నాలలోని సాయిబాబా దేవాలయం వద్ద గురు పౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబా గుడి వద్ద ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్, దంపతులు, మల్లికార్జున దంపతులు ప్రసన్న దంపతులు, సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి రామయ్య సాయిబాబా గుడి వద్ద ప్రత్యేక పూజ నిర్వహించారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

విశాలాంధ్ర-దర్శి: నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన దర్శి నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక ఎం.ఎల్.ఏ మద్దిశెట్టి వేణుగోపాల్‌తో కలిసి అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. తాగు నీరు, ఇళ్ల నిర్మాణం, ఆర్ అండ్ బి రోడ్లు, విద్యుత్ సబ్ స్టేషన్లకు భూముల కేటాయింపు, ఎన్.ఎస్.పి. కాలువపై బ్రిడ్జి నిర్మాణం తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. వ్యవసాయమే జీవనాధారంగా సాగు చేస్తున్న వారికి భూములు కేటాయించేలా అసైన్మెంట్ కమిటీ దృష్టికి తీసుకురావలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు మండల స్థాయి ప్రత్యేక అధికారులను నియమించామని, తాజాగా నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లను కూడా నియమించామని చెప్పారు. దర్శి నియోజకవర్గానికి జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డిని స్పెషల్ ఆఫీసర్గా పెట్టామన్నారు. నియోజకవర్గాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఈ స్పెషల్ ఆఫీసర్లు ప్రతివారం స్థానిక శాసనసభ్యుని సమక్షంలో సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి చర్యల నివేదిక (యాక్షన్ టేకెన్ రిపోర్టును తనకు పంపించాలని ఆయన చెప్పారు. ఎం.ఎల్.ఏ. మద్ది శెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రాధాన్యత ప్రాతిపదికన పూర్తి చేయడంపై దృష్టి పెట్టామన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చేలా వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. దర్శి, కురిచేడులకు తగునీరు సరఫరా చేసే ఫిల్టర్ బెడ్లు దెబ్బతిన్నాయని వీటిని పరిష్కరించాలని కోరగా, నెల రోజుల్లోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయిలోని అభివృద్ధి పనులకు స్థానికంగానే టెండర్లు పిలవాలని ఎం.ఎల్.ఏ. కోరగా కలెక్టర్. అంగీకరించారు. దెబ్బతిన్న కురిచేడు-దొనకొండ రోడ్డును బాగు చేయించాలని ఎం.ఎల్.ఏ. కోరగా, అంచనాలను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దర్శికి కేటాయించిన టి.టి.డి. కళ్యాణ మండపానికి భూసమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎం.ఎల్.ఏ. కోరగా, ప్రిన్సిపల్ సెక్రటరీకి ప్రత్యేకంగా పంపించేలా ఫైల్ సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఒకే ప్రాంగణంలో ఉన్నాయని, ప్రత్యేకంగా భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎం.ఎల్.ఏ. కోరగా, కలెక్టర్ సముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, డి.పి.ఓ. నారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా, స్థానిక అధికారులు పాల్గొన్నారు. తాత్కాలికంగా పనులు చేయడం కాకుండా వంద శాతం సమస్యలను పరిష్కరించి అర్జీదారులు సంతోషించేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం దర్శిలో నియోజకవర్గస్థాయి స్పందన కార్యక్రమాన్ని శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వహించారు. స్థానిక ఎం.ఎల్.ఏ. మద్దిశెట్టి వేణుగోపాల్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 372 అర్జీలు వచ్చాయని ఆయన చెప్పారు. జిల్లాలోని దూరప్రాంతాల నుంచి ప్రజలు ఒంగోలుకు రావడానికి ఇబ్బంది పడుతున్నందున అధికార యంత్రాంగమే ప్రజలకు చేరువ అయ్యేలా నియోజకవర్గస్థాయి స్పందన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నియోజకవర్గంలో భూ సంబంధిత సమస్యలే ఎక్కువగా ఉన్నాయన్నారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా, అర్జీదారులు సంతృప్తి చెందేలా వీటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో ఎం.పి.డి.ఓ, తహశీల్దార్, పోలీసు అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. అర్జీలను వీరు పరిశీలిస్తారని ఆయన తెలిపారు. సక్రమంగా పరిశీలించారా, లేదా అని పరిశీలన కోసం మరొక ఆడిట్ బృందాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అర్జీదారుడు సంతృప్తి చెందకపోతే 1902 నెంబరుకు ఫోన్ చేసి చెప్పవచ్చని కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డి.పి.ఓ. నారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు వచ్చాయి...అందుకే వచ్చా

ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

విశాలాంధ్ర-త్రిపురాంతకం: త్రిపురాంతకం మండలం నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయని, అందుకే రావాల్సి వచ్చిందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చింతా విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు. మండలం మొదటిగా స్థానిక బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న బాలురుతో ముచ్చటించారు. తమకు సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం స్టాక్ రూం రిజిస్టర్, విద్యార్థుల హాజరు పట్టి పరిశీలించారు. కొంత మంది విద్యార్థుల హాజరు తప్పులు వుంటే అక్కడి సిబ్బందిని హెచ్చరించారు. ఫోర్టిఫైడ్ బియ్యం అంటే ఏమిటని అక్కడి సిబ్బందిని అడుగగా వారు సమాధానం చెప్పక పోవడంతో వారిపై అసహనాన్ని వ్యక్తం చేశారు. అనంతరం యన్నేస్పీలో వున్న అంగన్వాడీ కేంద్రాల సందర్శించారు. అక్కడ వున్న సిబ్బంది పనితీరును, రికార్డ్ పరిశీలించారు. పిల్లల తల్లితండ్రులకు ఫోన్లో సిబ్బంది పనితీరును తెలుసుకొని కార్యకర్తను సన్మానించారు. అనంతరం స్థానిక కేజీబివి కళాశాల, పాఠశాలను సందర్శించారు. అక్కడి స్టాక్ రూం, వంటశాలను పరిశీలించారు. అక్కడ స్టాక్ రూంలో వున్న కారం ప్యాకెట్ సక్రమంగా లేకపోవడంతో ఫుడ్ క్వాలిటీ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారికి ఫోర్టిఫైడ్ బియ్యం ప్రాధాన్యతను వివరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం అధికారులతో, డీలర్లతో మాట్లాడారు. అనేక ఫిర్యాదులు వచ్చాయని అందుకే వచ్చానన్నారు. కొందరు రేషన్ డీలర్లు, రేషన్ పంపిణీ దారులు బియ్యం లేవు డబ్బులు ఇస్తామంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రవర్తన మారకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, సివిల్ సప్లై డియస్ఒ వెంకటేశ్వర్లు, డియం గ్లోరియా, ఐసీడీఎస్ పీడీ మాధురి, సోషల్ వెల్ఫేర్ డీడీ సురేష్, జిల్లా ఉప విద్యాధికారి చంద్ర మౌళిశ్వర్, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీఓ సాంబశివరావు, ఎంఈఓలు మల్లికార్జున నాయక్, రాజశేఖర్‌రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి, అన్నిశాఖల అధికారులు ఉన్నారు.

పేరుకే సర్వసభ్య సమావేశం... పురోగతిలో శూన్యం

విశాలాంధ్ర-టంగుటూరు: పేరుకే సర్వసభ్య సమావేశం జరుగుతుంది కానీ అధికారుల్లో పురోగతి కన్పించడం లేదని ఎంపీపీ పటాపంచుల కోటేశ్వరమ్మ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రత్నజ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశంలో హామీలు ఇస్తున్నారు కానీ ఎక్కడా అమలు చేసిన దాఖలాలు కన్పించడం లేదన్నారు. సర్వసభ్య సమావేశం ఉదయం 10:30కు ప్రారంభమవుతుందంటే 11:30 వరకు ప్రారంభం కాలేదని దీంతో సమావేశానికి ఆలస్యంగా, గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. కనీసం అధికారులకు ప్రజా ప్రతినిధులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతుంది. స్పందించిన ఎంపీడీఓ వెంటనే వాటర్ బాటిల్స్ తెప్పించి ప్రజా ప్రతినిధులకు అధికారులకు అందజేసేలాగా చూశారు. అధికారులు పనుల విషయంలో శాఖ అధికారులు ఖచ్చితమైన సమాచారం సర్వసభ్య సమావేశానికి సమయానికి రావటానికి ప్రయత్నించాలని ఎంపీడీవో తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో పి రత్న జ్యోతి అన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనుల్లో పనులు గుర్తించటంలో సరిగా లేదని ప్రజాప్రతినిధులు తెలియజేశారు. అరుంధతి నగర్‌కు సంబంధించి వాటర్ సప్లై సరిగా లేదని ఎంపీటీసీ కొమ్ము ప్రజాస్ అడిగిన ప్రశ్నకు ఆర్డబ్ల్యుఎస్ జెఈ మాట్లాడుతూ రైల్వే ట్రాక్ పనులు జరగడంతో పైపులు పగిలిపోయాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీల అధికారులు ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వసతి గృహం కోరుతూ బీసీ సంఘం ధర్నా

విశాలాంధ్ర-మార్కాపురం: డివిజన్ కేంద్ర మైన మార్కాపురం పట్టణంలో ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల అనుబంధంగా వసతి గృహం లేక పోవడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రతి సంవత్సరం అనేక మంది బీసీ బాలికలు తమ చదువులను మధ్యలోనే ఫుల్ స్టాప్ పెట్టేస్తున్నారు. సుమారు 1200 మంది ఆడపిల్లలున్నటువంటి బాలికల ఉన్నత పాఠశాలలో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి హాస్టల్ లేని కారణంగా తమ పిల్లలను బడిలో చేర్చకుండా పదుల సంఖ్యలో తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని బీసీ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. గత సంవత్సరం కూడా ఇదే విధంగా ఇబ్బంది పడుతున్న బాలికల పాఠశాల విద్యార్థులపట్ల బీసీ సంఘం ఒక కార్యక్రమాన్ని తీసుకొని అప్పటి ఆర్డీవోకు గ్రీవెన్స్ లో వివరించగా, అందుకు స్పందించి తక్షణమే స్పందించి ఎస్సీ బాలికల వసతి గృహంలో 30 మంది బీసీ బాలికలకు వసతి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ తర్వాత జిల్లా బీసీ నాయకులు బంక చిరంజీవి సమర్పించిన వినతి పత్రాన్ని ఒంగోలు ఎంపీ ప్రకాశం జిల్లా కలెక్టర్ కు పంపించి మార్కాపురంలో బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అయినప్పటికీ నేటికీ స్పందనలేక పోవటం అన్యాయమని బిసి సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. విద్యార్థుల విద్యా ప్రమాణాలను దృష్టిలో వుంచుకొని ఇప్పటి కయిన పట్టణంలో బిసి వసతి గృహం ఏర్పాటు చేయాలని ఆ సంఘం అధ్యక్షులు పియల్వీ యాదవ్ అధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగస్వామి గౌడ్, సంఘ నాయకులు చంద్రగిరి పురుషోత్తం, మీసాల గంగయ్య, రమణ గౌడ్, శ్రీకర్ మరియు పలు గ్రామాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకల్లో జెడ్పీటీసీ

విశాలాంధ్ర-వెలిగండ్ల: ఇమ్మడి చెరువు శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం నందు సోమవారం అత్యంత వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు జరిగినవి. ఉదయం కాకడ హారతితో ప్రారంభమై స్వామి వారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని అత్యంత వైభవంగా పుష్పములతో అలంకరించారు. జిల్లా జడ్పిటి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి దంపతులు పూజలు జరిపించారు. సాయంత్రం బాబా వారికి పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వయంగా పుష్పములతోదచీశీఅవగ స్వామివారిని పూజించారు. మేళతాళములతో బాబా వారికి పల్లకి సేవ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని స్మరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు: గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు అన్నారు. మండలంలోని శంకరాపురం, కెల్లంపల్లి గ్రామాలలో సోమవారం ఆ గ్రామాల సర్పంచులు జమ్ముల గురవయ్య, కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి అధ్యక్షతన జగనన్న సురక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకాల పత్రాల పంపిణీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట: మండలంలోని జేబీకే పురం గ్రామ సచివాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పథకాలకు సంబంధించి జగనన్న సురక్ష పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ బి. వెంకటరాజు, సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతులకు పదివేల పెన్షన్ ఇవ్వాలి

విశాలాంధ్ర-కనిగిరి: తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు వ్యవసాయ సహాయ నిధి ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిపి రామారావు అన్నారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీలోని ఒకటవ సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామయ్య, కాశయ్య, ఆంజనేయులు, పవన్, కళ్యాణ్, ఇఫ్రాజ్ తదితరులు ఉన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-గిద్దలూరు: పట్టణంలోని పెద్ద మార్కెట్ సెంటర్‌లో వెలసిన శిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నియోజకవర్గ వైసిపి నాయకులు కామూరి రమణారెడ్డి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్ డి రామకృష్ణ,ఆలయ ధర్మకర్త డాక్టర్ జై నారాయణ,పలువురు వైసిపి నాయకులు,చుట్టుపక్కల గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటుచేసిన కామూరి రమణారెడ్డిని ఆలయ నిర్వాహకులు, భక్తులు, పలువురు ధన్యవాదాలు తెలిపారు.

సాయిబాబాను దర్శించుకున్న జడ్జి

విశాలాంధ్ర-గిద్దలూరు: గురుపూర్ణిమ సందర్భంగా స్థానిక షిరిడి సాయిబాబా దేవస్థానంలో సోమవారం స్పెషల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ తోట శ్రీనివాసులు సందర్శించి శిరిడి సాయి బాబాను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ధర్మకర్త డాక్టర్.జె.వి. నారాయణ జడ్జిని పూలమాల,శాలువాతో సత్కరించారు.

గురు పౌర్ణమి వేడుకల్లో చైర్మన్

విశాలాంధ్ర-దర్శి: దర్శి పట్టణంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిఎ ఎస్‌బిపి చెరువు వద్ద జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆనందాన్ని కార్యక్రమం పాల్గొన్నారు.

మానవత నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-పామూరు: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం రాత్రి స్థానిక పద్మావతి అతిథి గృహంలో జరిగింది. ఎన్నికైన నూతన కార్యవర్గం చేత మానవత వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా పోలక తిరుపతిరెడ్డి, కార్యదర్శిగా దర్శి మనోహర్ ప్రసాద్, ట్రెజరర్‌గా కొరివి రమణయ్య, ఉపాధ్యక్షులుగా దర్శి మస్తాన్ రావు, జాయింట్ సెక్రటరీగా షేక్ బాషా మొహిద్దిన్, హెల్త్ ఆర్గనైజర్‌గా సిహెచ్ వెంకటలక్ష్మి, విద్య ఆర్గనైజర్‌గా ఎం.రామ సుబ్బారెడ్డి, ఎమర్జెన్సీ ఆర్గనైజ్‌గా బీఎస్ రంగారెడ్డి, అవేర్నెస్ ఆర్గనైజర్‌గా సుధాకర్‌రావు ఎన్నికయ్యారు.

కేపీకి హారతులతో స్వాగతం

విశాలాంధ్ర-మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవాని కుటుంబానికి భరోసాగా ఉంటూ గడప గడపలో సంతోషాన్ని అందిస్తున్నారని ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని తూర్పు వీధి జువ్వి చెట్టు దగ్గర నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కెపికి దారి పొడవునా పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కెపి ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్‌లను అందజేశారు. నాలుగో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ సీహెచ్ కనక దుర్గ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె.ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొలమారు శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, వైసీపీ నాయకులు డాక్టర్ యస్ కె.మక్బుల్ భాష పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారనికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా అర్హత ఉన్నా వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారిని క్షేత్ర స్థాయిలో గుర్తించి వారికి కుడా జగన్నా సురక్ష ద్వారా సమష్యలు పరిష్కరించే దిశగా జరుగుమల్లి మండలంలోని పైడిపాడు గ్రామ సచివాలయం నందు జగనన్న సురక్ష క్యాంపు సోమవారం ఎంపిడిఓ కె జలజాక్షి నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో కె జలజాక్షి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా మొండి సమష్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చునని ఆమె వెల్లడించారు. ఈ నేపథ్యంలో పైడుపాడు సర్పచ్ భాస్కర్, రెడ్డిపాలెం సర్పచ్ సరస్వతి అర్జీ దారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. డిప్యూటీ తహశీల్దారు పి.అరుణ, పైడిపాడు సర్పంచ్ యస్.భాస్కర్, రెడ్డిపాలెం సర్పంచ్ యస్.సరస్వతి, జెసియస్ మండల కన్వీనరు టి.రామచంద్ర, టీం సభ్యులు, గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శి జె.రవిబాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

6న నూజిళ్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఒంగోలు: జె.పంగులూరు మండలంలోని నూజెళ్ళపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద ఈనెల 6న కిమ్స్ హాస్పిటల్స్ ఒంగోలు వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని కిమ్స్ ఉచిత వైద్య శిబిర సమన్వయకర్త తాళ్ళూరి రామాంజనేయులు మరియు కిమ్స్ హాస్పిటల్స్ అద్దంకి ఏరియా పి.ఆర్.ఓ పి.కాలేషావలి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి లోపల శుక్లములు లేదా పొరలు ఉన్నవారికి మరియు సాధారణ వ్యాధులకు, గుండె సంబంధిత వ్యాధులకు, ఎముకలు కీళ్లు నరముల వ్యాధులకు, గ్యాస్ ట్రబుల్ సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి మందులు కూడా ఉచితంగా అందజేస్తారని తెలిపారు.

ఎకరాకు రూ.10వేల సాగుసాయం అందించాలి

ఒంగోలులో...

సీఎస్‌పురంలో...

కొనకనమిట్లలో...

పొన్నలూరులో...

కలికివాయిలో...

త్రిపురాంతకంలో...

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు: తెలంగాణ తరహా ప్రతి ఏకరాకు సాగుసాయం రూ.10వేలు అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలు మండలంలోని కరవది గ్రామంలో సోమవారం సచివాలయం కార్యదర్శులకు ఈ మేర వినతి పత్రం అందజేశారు.

తెలంగాణ తరహాలో రెండు ఎకరాలు ఉన్న రైతుకు పెట్టుబడిసాయం రూ.20వేలు, ఆపై ఎక్కువ పొలం ఉన్నవారికి రూ.10వేలు వంతున సాయం చేయాలని హనుమారెడ్డి డిమాండ్ చేశారు. స్వామినాధన్ సిఫార్స్‌ల మేరకు ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పెరిగిన వ్యవసాయ పెట్టుబడులకు అనుగుణంగా విత్తనాలు, పురుగుమందులకు, ఎరువులను 90శాతం సబ్సిడీపై అందించాలన్నారు. అలాగే ఈనెల 10వ తేదీన ఒంగోలు మండల కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్లమలపు అంజిరెడ్డి, కొల్లా హనుమంతరావు, పోలవరపు కోటేశ్వరరావు మన్నె చిరంజీవి, వి కోటిరెడ్డి, కరవది వీరాంజి, చేజర్ల వెంకటేశ్వర్లు, జి వెంటేశ్వర్లు, కరవది హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపుమేరకు సీఎస్‌పురం మండల రైతు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు సాగు సాయం అందించాలని సోమవారం సీఎస్‌పురం సచివాలయం కార్యదర్శి రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మండల నాయకులు ఎస్కేవై పెద్ద మస్తాన్ గువ్వల నరసింహులు సంగిశెట్టి వెంకటేశ్వర్లు బండారు వెంకటేశ్వర్లు మాల్యాద్రి బత్తుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: ప్రతి రైతుకు ఎకరాకు పదివేల సాగు సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొనకనిమిట్ల వద్దిమడుగు గ్రామాల్లోని సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులకు కే రాజకుమారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర తరహాలో మన రాష్ట్రంలో కూడా ఎకరాకు పదివేల రూపాయలు అందించాలని సాగు చేస్తున్న ప్రతి రైతుకు 20వేల వరకు పెట్టుబడి సాయం ఇవ్వాలని రెండు ఎకరాలకు పైబడిన వారందరికీ ప్రతి ఎకరాకు 10000 చొప్పున సాయం అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి. వెంకట కొండయ్య, నాయకులు కే కోటేశ్వరరావు, సిగనం వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, శ్రీనివాసులు, ఓబుల్‌రెడ్డి, మాలకొండయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

పొన్నలూరు: పొన్నలూరు మండలం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము పిలుపులో భాగంగా ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలంలో సోమవారం అనేక గ్రామాల సచివాలయాల దగ్గర తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్నవిధంగా రైతులకు ఎకరాకు పది వేల రూపాయల చొప్పున మన రాష్ట్ర ప్రభుత్వం పది వేల రూపాయలు సాగు సాయం అందించాలని వినతిపత్రాలు అందజేశారు. ఏపీ రైతు సంఘము రాష్ట్ర సమితి సభ్యుడు కే వీరారెడ్డి, రైతు సంఘము మండల నాయకులు ఎం శేషారెడ్డి, కె నరసింగరావు, యూ శ్రీనివాసరావు, బి సుధాకర్, రంగనాయకులు, లాజరు, తదితరులు పాల్గొన్నారు

సింగరాయకొండ రూరల్: తెలంగాణ ప్రభుత్వం తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేల సాగుసాయం అందించాలని రైతుకూలి సంఘ సభ్యుడు, సింగరాయకొండ మండల కలికివాయ గ్రామ పంచాయతీ సెక్రటరీకి సోమ వారం వినతిపత్రం అందజేసినారు. రైతు కూలి నాయకులు సీతారామిరెడ్డి, సభ్యులు లింగారెడ్డి, సింగారెడ్డి, నాగులు, జి శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: తెలంగాణ ప్రభుతం తరహాలో ప్రతి రైతుకూ ఏకరాకు 10 వేలు సాగు సహాయం అందించాలని జిల్లా రైతు సంఘ నాయకులు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం, రాజుపాలెం, మేడపి, అన్నసముద్రం అన్ని గ్రామాల సచివాలయంలలో వినతిపత్రాలను అధికారులకు అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం పిలుపు మేరకు వినతిపత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించారు. రైతు సంఘం నియోజక వర్గ కార్యదర్శి బాణాల రామయ్య, నాగేశ్వరావు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, మరికొందరి రైతులు పాల్గొన్నారు.

విద్యలో రాణించేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థితికి రాణించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని నూతన ఎంఈఓ జె సుబ్బారావు అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం నూతన ఎంఈఓను ఉపాధ్యాయులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి కష్టపడి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అనే రకాల ప్రోత్సాకాలు అందిస్తుందన్నారు. అనంతరం నూతన ఎంఈఓ(1) గా బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయులు గోగుల కోటేశ్వరరావు, ఎస్ ఆదాం, రమణయ్య, ఎస్ అరుణ కుమారి, బాచిన పూర్ణచంద్రరావు, దార్ల శ్రీనివాసరావు, ఫణిదం శ్రీనివాస రావు, డి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మస్తాన్ చౌదరి

విశాలాంధ్ర-ఒంగోలు: నవ యుగ ఫౌండేషన్ అధ్యక్షులు కొమ్మినేని మస్తాన్ చౌదరి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సోమవారం విజయవాడలోని రత్న భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు రుద్రరాజు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఒంగోలు జిల్లా ఇంచార్జ్ దాసరి రవి సారధ్యంలో మస్తాన్ చౌదరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఒంగోలు పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మస్తాన్ చౌదరి కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభపరిణామం అని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని రుద్రరాజు సూచించారు. సెక్రటరీ ఇంచార్జ్ బొప్పటి గణేష్ బాబు, రాష్ట్ర సెక్రెటరీ అన్నదాసుల ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పుత్తూరు చెన్నకేశవులు, ఒంగోలు అసెంబ్లీ ప్రెసిడెంట్ రాయపాటి గిద్యోను, తదితరులు పాల్గొన్నారు.

సుంకేసులలో బోరుఏర్పాటు

విశాలాంధ్ర-పెద్దారవీడు: పేద బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందని అందులో భాగంగా మార్కాపురం డివిజన్ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలతో పాటు ప్రత్యేకంగా చెంచు గిరిజనుల సమస్యలపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ మార్కాపురం ఫౌండర్ అండ్ డైరెక్టర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ గుర్రం శేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని సుంకేసుల గ్రామంలో క్రిస్టియన్ పాలెంలో నూతన డీప్ బోరు ఏర్పాటును ఆయన ప్రారంభించారు. తమ గ్రామంలో నెలకొన్న తీవ్ర త్రాగునీటి ఎద్దడి నివారణకు బోరు ఏర్పాటు చేయవలసిందిగా జీసస్ లవ్ మినిస్ట్రీస్ సొసైటీ వారిని గ్రామ సర్పంచి గుడ్డెపోగు రమేష్, గ్రామస్తుల అభ్యర్థన మేరకు డీప్ బోర్ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. సొసైటీ కో-ఆర్డినేటర్ విజయ్ కుమార్,సూపర్వైజర్స్ సింగా ఏసన్న, బి.దిలీప్ కుమార్,ఫీల్డ్ వర్కర్స్ బి.మత్తయ్య, వెంకటస్వామి,ఓబులేష్,స్థానిక సంఘ కాపరి పొట్టపాటి సాల్మన్‌రాజ్, గ్రామస్తులు ఆవులనాగిరెడ్డి, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, అనుముల ప్రసాద్, సహదేవుడు, గుర్రం ముత్యాలయ, దుగ్గి చిన్న నారాయణరెడ్డి, గుడ్డెపోగు వెంకట సుబ్బయ్య, మండ్ల పెద్ద పుల్లయ్య, కమ్మి ఆనంద్ విజయ్, టి.చిన్న సంజీవయ్య, పి.నాగయ్య, టి.పెద్ద పాపయ్య, బి.యాకోబు, బి.పెద్ద కొండయ్య, బి.ఏలియా, డి.పెద్ద నాగయ్య, స్థానిక సంఘస్తులు, యూత్ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-పీసీపల్లి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం పెద అలవలపాడు గుదేవారిపాలెం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పంచాయతీ పరిధిలోని గ్రామాలలో వాలంటీర్లు సర్వే నిర్వహించి ప్రజలకు అందవలసిన పథకాలను సేవలను గుర్తించి సచివాలయాల్లో దరఖాస్తు చేయించారు వారం రోజులపాటు దరఖాస్తు చేసిన సర్వీసులకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలను సోమవారం మండల అధికారులు గ్రామస్తులకు పంపిణీ చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయా సచివాలయంలో పరిధిలోని గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న 11 రకాల ధ్రువీకరణ పత్రాలను మండల అధికారులు అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ సచివాలయాలు కన్వీనర్ సుదర్శన్ నాయకులు చెన్నుపాటి వెంకటేశ్వర్లు చెరుకూరి శ్రీనివాసులు చెన్నుపాటి వెంకటనారాయణ మండల అధికారులు అంగన్వాడీ టీచర్లు గృహసారదలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: కందుల

విశాలాంధ్ర-మార్కాపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వంలో అట్టడుగు వర్గాల ప్రజానీకం అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరిగిపోయాయని, దీంతో కొనుగోలు చేయలేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఇసుక, సిమెంటు, ఉక్కు, ఇటుక తదితర రేట్లు ఆకాశాన్ని అంటాయని దీంతో భవన నిర్మాణరంగం పూర్తిగా నిలిచిపోయిందని, ఫలితంగా ఆ రంగాన్ని నమ్ముకొని పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే వెలుగొండ ప్రాజెక్టును సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని వాగ్దానం చేసిన వైసీపీ పార్టీ నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా నిర్మాణ పనులు ఉన్నాయని విమర్శించారు. అలాగే వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. రేపు ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజల ఆకాంక్ష మేరకు పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు మార్కాపురం జిల్లాను కూడా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో దొంగ ఓటర్లను పెద్ద ఎత్తున చేర్చుకునేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వీటిని ఎక్కడికక్కడ ఎదుర్కొంటూ బోగస్ ఓటర్ల విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కందుల నారాయణరెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె మౌలాలి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, రాష్ట్ర టీడీపీ టీఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దూదేకుల మస్తానయ్య, పార్టీ నాయకులు జవ్వాజి రామాంజనేయరెడ్డి, సయ్యద్ గఫార్, పఠాన్ హుసేన్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై శ్రద్ధ పెట్టాలి: ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సోమవారం జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ జిల్లా పోలీస్ కార్యా లయంలో పోలీసు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించారు. పిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను సమగ్రంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఎస్పీ గారు ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. స్పందన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి. పెట్రోల్ బంక్ డీలర్ షిప్ కి సంబంధించి లెటర్ ఆఫ్ ఇండెంట్ ఎన్‌ఓసి కొరకు ఉపేంద్ర షేనాయ్ మరియు మరో ఇద్దరు వ్యక్తులు తమ వద్ద నుండి రూ. 6,50,000 తీసుకొని చాలా రోజులు గడిచినా డీలర్ షిప్ ఇవ్వకుండా చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగుతుంటే ఇవ్వకుండా పలు రకాలుగా ఇబ్బంది పెడుతున్నట్లు అర్ధవీడు మండలానికి చెందిన పి.సహజ అనే ఒక మహిళా ఫిర్యాదు.తనకు కనిగిరిలోని ఎంపీడీవో ఆఫీస్ నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఒంగోలుకు చెందిన విప్పగుంట వెంకటేష్ అనే వ్యక్తి రూ.1,25,000 తీసుకొని నకిలీ అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చి మోసం చేశాడని మార్కాపురం టౌన్ కు చెందిన ఎం. మల్లికార్జునరావు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు.

జగనన్న సురక్ష ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-కనిగిరి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చారు. సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 2 మరియు 8వ సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరంలో పాల్గొని లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలో ప్రభుత్వం పేద ప్రజలకు 99శాతం సంక్షేమ పథకాలను, సేవలను అందించడం జరిగిందని మిగిలిన 01 శాతము మంది ప్రజలు కూడా అర్హత ఉండి సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో మనసున్న మారాజు సీఎం జగన్మోహన్‌రెడ్డి అర్హులకు పథకాలు అందించడానికి జగనన్న సురక్ష ద్వారా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన 11రకాల సర్టిఫికెట్లలను సచివాలయాల ద్వారా ఉచితంగా అందివ్వడం జరుగుతుందన్నారు. జులై మాసం చివరి వరకు జగనన్న సంరక్ష కార్యక్రమం జరుగుతుందని, జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆదాయం, కులం, ఆధార్ కార్డుల మార్పులు తదితర సమస్యల వచ్చే అర్జీలు వెంటనే సచివాలయాలల్లో ప్రజలకు ఒక్క పైసా ఖర్చు లేకుండా, ఎలాంటి ఛార్జిలు వసూలు చేయకుండా ధ్రువపత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు,కౌన్సిలర్స్ రిజ్వానా ఖాలక్ రామన బోయిన ప్రశాంతి శ్రీనివాస్ పెన్నా ఏడుకొండలు వైసీపీ నాయకులు పాపసాని చంద్ర మౌలేశ్వరరెడ్డి, నల్లబాల రతమ్మ, నాయబ్ రసూల్, షకీలా, రఫీ, నాగరాజు, నరసింహరావు, నూర్, సచివాలయం సిబ్బంది వార్డు వాలంటీర్లు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో ధ్రువీకరణ పత్రాల పంపిణీ

విశాలాంధ్ర-పామూరు: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించుట, 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి రుసుములు తీసుకోకుండా అందించుట కోసం జగనన్న సురక్షను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టడం హర్షణీయమని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వాగ్గంపల్లి, ఇనుమెర్ల గ్రామాలలో అధికారులు క్యాంపులు నిర్వహించి దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఇనిమేర్లలో ఎంపీడీవో వి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్యాంపు జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి హాజరయ్యారు. జడ్పీటిసి చప్పిడి సుబ్బయ్య, కోఆప్షన్ సభ్యులు శ్రీ షేక్ ఖాజా నాయబ్ రసూల్, డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ బి శ్రీనివాసులు, నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు, ప్రసాదు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు. వగ్గంపల్లిలో తహసిల్దార్ ఆవుల సురేష్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. కార్యక్రమంలో ఈఓఆర్డి వి బ్రహ్మానందరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచి దేవున బోయిన సుబ్బయ్య, ఎంపీటీసీ రెక్కల అనిత పాల్గొన్నారు.

రాజేష్ కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర-అద్దంకి: పట్టణానికి చెందిన పొట్టి రాజేష్‌కుమార్ అమెరికాలో ఆదివారం ప్రమాదవశాత్తూ బీచ్‌లో మృతిచెందగా అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు తెదేపా జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబునాయుడు కూడా కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి జయశంకర్‌కు లేఖ వ్రాయడం చరవాణిలో మాట్లాడా రని, తాను కూడా ఇటు అమెరికా రాయభార కార్యాలయంతో సమ న్వయం చేసుకొని మృతదేహాన్ని త్వరితగతిన స్వదేశానికి రప్పించేం దుకు తానా ప్రతినిధులతో మాట్లాడినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.

రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-కంభం: కంభం మండలం హాజరత్ గూడెం పంచాయతీ పరిధిలోని గణేష్ నగర్‌లో ఏం.జి. ఎన్.ఆర్. ఈ.జి.ఎస్ నిధులతో రూ.45 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డును గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ప్రారంభించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మహబూబ్ పీరా మాట్లాడుతూ అన్నా రాంబాబు సహాయ సహకారాలతో సీసీ రోడ్డు నిర్మాణంలో ఎటువంటి రాజీ పడకుండా నాణ్యత లోపించకుండా సిమెంట్ రోడ్డు పూర్తి చేస్తామన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

విశాలాంధ్ర-ముండ్లమూరు: గురు పౌర్ణమి వేడుకలను సోమవారం మండలంలోని సాయిబాబా మందిరాలలో ఘనంగా నిర్వహించారు. బాబా మందిరాన్ని ప్రత్యేకంగా పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి ఉదయం కాగడ హారతి, అభిషేకాలు నిర్వహించి సాయి సత్య వ్రతాలు చేయించారు. మండలంలోని పసుపుగల్లు, పులిపాడు, నాయుడుపాలెం, మారెళ్ళ, పోలవరం, ఉల్లగల్లు, ముండ్లమూరు గ్రామాల్లో సాయిబాబా ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో హాజరై బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. సాయి సేవక్ శేషగిరి, రామాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పల్లకిలో ఊరేగింపు చేస్తూ భజనలు చేశారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-దొనకొండ: దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమమని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ తెలిపారు. మండలంలోని పోలేపల్లి, రామాపురం గ్రామాల్లో సోమవారం జరిగిన జగనన్న సురక్షలో ఆమె పాల్గొని మాట్లాడారు. అర్హులై ఉండీ నేటికి పలు సమస్యల కారణంగా సంక్షేమ పథకాలు, సర్టిఫికెట్లు పొందని వారికి ఈ కార్యక్రమంలో తక్షణ పరిష్కారం చూపుతారని, దీర్ఘ కాల సమస్యలు ఉన్న వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూచించారు. వైసీపీ జిల్లా యూత్ అధ్యక్షులు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు గొంగటి మహేష్‌రెడ్డి, యద్దనపూడి జాన్ ప్రకాష్, ఎంపీటీసీ జాన్‌మార్క్, సచివాలయాల మండల కన్వీనర్ పోలయ్య, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్ తదితరులున్నారు.

భక్తి శ్రద్దలతో గురు పూర్ణిమ

విశాలాంధ్ర-దొనకొండ: గురువులను, ఉపాధ్యాయులను, పెద్దలను పూజించే రోజును గురు పూర్ణిమగా ఆచరించడం భారతీయ సాంప్రదాయం. వేద వ్యాస మహాముని జన్మదినం కావడంతో వ్యాస పూర్ణిమ అని కూడా అంటారు. హిందూ సోదరులు ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజున గురు పూర్ణిమ జరుపుకుంటారు. ఈ రోజున తమ జీవితాలకు మార్గ నిర్దేశం చేసి ముక్తి వైపు నడిపించినందుకు గురు పూజోత్సవం జరిపి గురువులకు కానుకలు సమర్పించి, వారిని సత్కరించి వారి నుంచి ఆశీర్వాదాలు పొందుతారు. స్థానిక ఆనంద ఆశ్రమంలో భక్తులు సోమవారం భక్తి శ్రద్దలతో గురు పూర్ణిమ జరుపుకున్నారు. శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహేంద్ర స్వాముల వారికి, శ్రీ అఖిలానంద స్వామి వారికి పంచామృతాభిషేకాలు, స్వామి వారికి పాదుకలకు పూజలు చేశారు. అనంతరం ఆశ్రమ శిష్యులు బైరవానంద స్వామికి గురు పూజోత్సవం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

ఖరీఫ్‌లో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం: మండలంలోని డీజీపేట, పెదగోగులపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల పరిధిలోని జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటల్లో పాటించవలసిన సరైన యాజమాన్య పద్ధతుల గురించి రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు కనిగిరి వెంకటరమణ మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారులు సంఘంలో ఉంటే అవకాశాలు, ఉద్దేశం, ప్రాముఖ్యత సంఘం ఏర్పాటు చేసుకోవడం వలన రైతులకు కలిగే ప్రయోజనాలను తెలిపారు. మండల వ్యవసాయాదికారి మధు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా రైతు వ్యవసాయాధారిత విలువలు, సంఘం ఏర్పాటు చేసుకునే విధానం గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారులు శేషమ్మ, ఏ శైలజరాణి గ్రామాల్లో సాగు చేసే వరి, మినుము, కంది, ప్రత్తి, రాగి, సజ్జ మరియు మిరప పంటల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. ఏపీఎం విద్యాసాగర్, రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటులో వివిధ రకాల పుస్తకాలు అనుసరించే విధానం, తీర్మానాల గురించి వివరించారు. రెండు గ్రామాల రైతులు ఆ గ్రామాల్లో సాగు చేసిన పంటలకు సంబంధించిన యాజమాన్య పద్ధతులపై తెలిపే పుస్తకాలు అందజేశారు. డీజీపేట సర్పంచి ఊటుకూరి సుదర్శన్, పెదగోగులపల్లి వైస్ సర్పంచి వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో డైరెక్టర్ లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని సాగు భూమిగా మార్చాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు: పూర్వీకుల నుండి సంక్రమించిన భూమిని కన్వర్షన్ చేసి న్యాయం చేయాలని ముండ్లమూరు మండలంలోని బృందావనం తండాకు చెందిన కొందరు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణు గోపాల్‌కు సోమవారం దర్శిలో జరిగిన స్పందన కార్యక్రమంలో అర్జీ అందజేశారు. పులిపాడు రెవెన్యూ పరిధిలోని బృందావనం తండాకు చెందిన వడిత అంజి బాయి, వడిత రాజేశ్వరి బాయి, వడిత రాజి భాయి లు సర్వే నంబర్183 లో 2ఎకరాల51 సెంట్ల భూమిని సాగు చేసుకుంటున్నారు. అయితే ఆ భూమి బండి దారి భూమిగా రికార్డుల్లో నమోదయి ఉన్నది. అధికారులు స్పందించి ఆ భూమిని సాగు భూమిగా కన్వర్షన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. వడితా రామా నాయక్, వడిత శ్రీనివాస్ నాయక్, వడిత హనుమా నాయక్ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించండి

విశాలాంధ్ర-పామూరు: 2018-2019 సంవత్సరానికి సంబంధించిన బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలని సోమవారం దర్శిలో నిర్వహించిన గ్రీవెన్స్ లో కలెక్టర్ , డిపిఓ లను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కోరారు. 2018, 2019 సంవత్సరంలో నిర్మించిన చెత్త నుండి సంపద తయారు కేంద్రానికి సంబంధించిన బిల్లుల బకాయిలను చెల్లించాలని గతంలో ఎండిఓ కు, ఏపీఓకు ఎన్నిసార్లు గ్రీవెన్స్ లో విన్నవించినను ప్రయోజనం లేదన్నారు. చెత్త నుండి సంపద కేంద్రాన్ని దారపనేని చంద్రశేఖర్ నిర్మించారని అప్పటి పంచాయతీ సెక్రెటరీ, స్పెషల్ ఆఫీసర్ ఇద్దరు రాతపూర్వకంగా ఇచ్చిన సర్టిఫికెట్స్ కలెక్టర్‌కి గ్రీవెన్స్‌లో జతపరిచి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సిసి రోడ్లకు సంబంధించి ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ కు సంబంధించి 90 శాతం నిధులు మంజూరు చేయవలసిందిగా హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన ఇచ్చినప్పటికీ చెల్లింపులు ఇంకా జరగలేదని, కంటెంట్ కోర్టు కింద త్వరలో హైకోర్టును ఆశ్రయిస్తానని దారపనేని తెలిపారు.

లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-శింగరాయకొండ: రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పాతశింగ రాయకొండలో వెలిసిన శ్రీశ్రీవరాహలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి గిరి ప్రదక్షిణ సోమవారం నుంచి ఆరంభమైంది. సుప్రసిద్ధ శైవ క్షేత్రం అరుణాచలంలో ఉన్న గిరిప్రదక్షణ ఎంతటి ప్రాముఖ్యత పొందిందో అందరికీ తెలిసిందే. అదేస్థాయిలో శింగ రాయకొండలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కూడా ఇటువంటి సౌకర్యాన్ని కల్పించే అవకాశం ఉందని చాలా కాలంగా భక్తులు దేవస్థానం కమిటీకి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈనేపథ్యంలో దేవస్థానం కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీ గిరి ప్రదక్షణ చేసేందుకు వీలుగా కొండచుట్టూ మార్గాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 1.7కిమీల మేర ఉండే ఈమార్గంలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు కమిటీ నిర్ణయించింది. గురుపౌర్ణమి కావడంతో దేవస్థాన ప్రధాన పూజారి లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో పుణ్యాహవచన కార్యక్రమం పూర్తిచేయగా, గిరి ప్రదక్షణ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో లాంఛనంగా ఆరంభించారు.